నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఆగస్టు 12. 2024 | www.navatelangana.com

దుర్గమ్మకు నివాళులర్పించిన సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సీపీఐ(ఎం) కనగల్ మండల సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి తల్లి దుర్గమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల నేడు ర్యాలీ

- ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ సంతోష్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల నేడు జిల్లా కేంద్రంలోని ఎన్జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం క్లాక్ టవర్ వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాల దుష్పరిణామాల నుండి యువతను ఎలా కాపాడుకోవాలో అవగాహన కలిపించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వాతావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పరిశ్రమలతో అభివృద్ధి వస్తుందని, అదే సమయంలో అభివృద్ధితో పాటు, వాతావరణ సమతుల్యం అవసరమని, ఇందుకోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ సి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ఈద్గా వద్ద స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని, పరిశ్రమల వల్లనే అభివృద్ధి సాధ్య మ వుతుందన్నారు. అయితే పరిశ్రమల వల్ల వాతావరణ కాలుష్యం కాకుండా పెద్దఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గంలో వనమహోత్సవం కింద పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పాటు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో విరివిగా పాల్గొనడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్య మవుతుందని చెప్పారు. మిర్యాలగూడలో రైస్ మిల్లర్లు ఎక్కువగా ఉన్నందువలన వారు సైతం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు, మొక్కల సంరక్షణపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని, ఉపాధి హామీ చట్టం కింద 3 సంవత్సరాల వరకు మొక్కలు నాటి సంరక్షించే అవకాశం ఉందని, ఇందుకు వాచర్లను నియమించుకోవాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము పెద్దఎత్తుననాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : అందరి ఐకమత్యంతోనే మిర్యాలగూడ పచ్చదనం సాధ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని అలగడపలో ఈద్గా పరిసరాలలో నేను నా మిర్యాలగూడ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ముస్లిం మైనారిటీ సోదరులు, మత గురువులతో కలిసి 2వేల మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ నారాయణరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

శ్రావణమాసం బోనాల సందర్భంగా పట్టణంలోని ఈదులగూడలో శ్రీ ముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచిగా పంటలు పండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి
- ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థినులకు అకామత్ ఖానా కమిటీ నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో గల బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో అఖమట్ ఖానా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 170 మంది ఉర్దూ మీడియం స్కూల్ నిరుపేద విద్యార్థులకు ఆదివారం ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినీలకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహదూర్ ఖాన్ అఖమాట్ ఖానా కమిటీ వారు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు చేయూత అందించినట్టు అవుతుందని అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ట్రస్టు ద్వారా బహదూర్ ఖాన్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో కులమతాలకు అతీతంగా తక్కువ ఫీజులతో బహదూర్ ఖాన్ స్కూల్ స్థాపించడానికి మంత్రి కోమటిరెడ్డితో చర్చించి ప్రభుత్వ స్థలం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎంబిబిఎస్, ఐఐటి గవర్నమెంట్ సీటు పొందిన విద్యార్థులకు ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా పూర్తి ఫీజులు చెల్లించే విధంగా సహకరిస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, రాబోయే తరాలకి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూరా?న్ కమిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ రఘాహేద్ హుస్సేన్, సెక్రెటరీ డాక్టర్ ముంతాజ్ ఖురేషి, ట్రెజరర్ మొహమ్మద్ కలీం, జాయింట్ సెక్రటరీ షఫి నవాస్ ఖాన్, మాజీ ప్రెసిడెంట్ షాహిద్ అహ్మద్, ఈసి మెంబర్ మౌజామ్ హుస్సేన్, ఎంఎం వాసిక్, నుసురత్‌ఖాన్ పాల్గొన్నారు.

డి8, డి9 లిఫ్ట్ కాలువ చిట్ట చివరి భూముల వరకు పరిలశీన

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని కుంకుడు చెట్టు తండా వద్ద ఉన్న డి8,డి9 లిఫ్ట్ కాలువ నుండి ఆ కాలువ చిట్ట చివరి భూముల వరకు యువజన కాంగ్రెస్‌ని యోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాల్వలో ఉన్న పూడిక, చెట్లను తొలగించుటకు 40 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేయుటకు విడుదల చేసినందుకు గాత్‌తండా, తూటిపేటతండా, ఎల్లాపురంతండా గ్రామ గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ వరద కాలువ నుంచి130 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందన్నారు. ఈ నీటిని రైతులు ఆరుతడి పంటకు ఉపయోగించుకుంటే చిట్టచివరి భూములకు అందుతుందన్నారు. ఈ కాలువలో పనులు చేయుటకు నిధులు విడుదల చేయించినందుకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజనకాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దెపావత్ శివాజీనాయక్, యువజన నాయకులు కొర్రా శంకర్ నాయక్, దండు భిక్షం, రాజునాయక్, గ్రామాల రైతులు హట్టినాయక్, చత్రునాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో..?





- సమస్యల వలయంలో పడమటి తాళ్ల గ్రామం
- అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో రోడ్లు గుంతలమయం

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కేంద్రం నుండి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో పడమటితల గ్రామం ఉంటుంది. ఇక్కడ సుమారుగా 500 మందిగా జీవం సాగిస్తున్నారు. ఎక్కువ వీళ్ళ జీవన వృత్తి వ్యవసాయం తర్వాత కూలిపండ్లకు ఎక్కువగా వెళతుంటారు. మరి కొంతమంది జడకట్లకు, చెరుకు కోత పనులకు ఆంధ్రకు వలస పోతుంటారు. అయితే ఇక్కడ డ్రెయినేజీ సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయి. వర్షం వచ్చిందంటే చాలు రోడ్లని చంద్రవంతరంగా తయారవుతాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ఏక్కడ చూసిన బురద మయంగా మారింది. ముఖ్యంగా చండూరుకి వెళ్లే రోడ్డు గుంతలు, గుంతలుగా మారి అధ్వానంగా తయారైంది. రోడ్డు కూడా చండూరుకు రావాలని ఆ గ్రామస్తులు నరకయాత్న పడుతున్నారు.

రూ.18 లక్షలు నిధులు మంజూరు..

మునుగోడు ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూర్ మెయిన్ రోడ్డు నుండి పడమటితల గ్రామం వరకు సిఆర్ఆర్ నిధులచే రూ.18 లక్షలు మంజూరయ్యాయి. 2023 అక్టోబర్ 2న అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గవర్నమెంట్ ఓడిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచింది. గెలిచిన నాటినుండి 8 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు కూడా రోడ్డు పనులు మొదలు కాలేదు. దీంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలకు గురవుతున్న స్థానికులు..

చిన్నపాటి వర్షానికి కూడా రోడ్డు అంత చిత్తడిగా మారుతుంది. రోడ్ అంతా బురదమయం, నడుచుకుంటూ వెళ్ళలేని పరిస్థితి, మరి చీకట్లో వెళ్లాలంటే బైక్ లపై, ఆటోలో వెళ్తుండగా జారిపడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ ఏ గుంత ఉందో అనీ భయంతో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మంజూరైన నిధులతో బీటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించింది: గాలెంక రాంబాబు-బీఆర్ఎస్ నాయకుడు

కోటయ్య గూడెం



అప్పటి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.18 లక్షలు నిధులు మంజూరు చేయించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని పనితో ఇప్పటివరకు ఎనిమిది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు చేపట్టలేదు. చినుకు పడితే చాలు రోడ్ అంతా గందరగోళంగా ఉంటుంది. మురికి కాలువ కూడా సరిగా లేవు, ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించి పడమటి తాళ్లకు గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి.

వయనాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-హలియా



కేరళలోని వయనాడు వరద బాధి తులకు మానవతాదృకృథంతో ప్రతిఒక్కరూ స్పందించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు కోరారు. హాలియాలో సీఐటీయూ ఆధ్వర్యంలో వ్యక్తుల వద్ద, షాపుల వద్ద వీధి కలెక్షన్ 3727 రూపాయలు సేకరించి జిల్లా కమిటీకి పంపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, గొర్రె రమేశ్, సీఐటీయూ నాయకులు పొదిల వెంకన్న, లక్ష్మమ్మ, వెంకటమ్మ, నారమ్మ, సాయిహర్షిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎస్సీ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న 45 సీట్లలో.. ఎస్సీ బాలికలు 30 సీట్లకు, ఎస్సీ బాలురు15 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వార్డెన్లు లింగయ్య, భారతమ్మ, శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి సంబంధించిన ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. హాస్టల్లో విద్యార్థులకు నోట్ బుక్స్, కాస్మోటిక్ చార్జీలు, బెడ్ షీట్లు, బ్యాగులు, సబ్బులబిల్లు, తదితరాలు ప్రభుత్వ నుంచి వచ్చే వస్తువులను ఉచితంగా విద్యార్థులకు అందజేయునట్లు తెలిపారు.

ఆపదలో అభయ హస్తం సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అభయహస్తంగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల గ్రామాలకు చెందిన 213 లబ్ధిదారులకు మంజూరైన 64 లక్షల, 11వేల రూ పాయల చెక్కులను ఆదివారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, చిట్యాల మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల గ్రామాలకు చెందిన 213 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 64 లక్షల 11వేల విలువైన చెక్కులను ఆదివారం పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, చిట్యాల మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన ఓర్సు గోపాల్‌కు సీఎం సహాయనిధి చెక్కును ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ ఆదివారం కొండాపురం గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదె సత్తయ్య, అయితగోని బిక్షమయ్య, చెరిపెల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పెద్దకాపర్తి గ్రామ లబ్ధిదారులకు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, శిరసు ప్రభాకర్, పొట్లపల్లి ఆంజనేయులు, లబ్ధిదారులు గుజ్జరి యాదగిరి, పొట్లపల్లి మౌనిక, బడే యాదగిరి, ఓర్సు పద్మ పొట్లపల్లి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మాజీ ఎంపీపీ దండిగ నాగమణి భర్త తుమ్మలపల్లి గ్రామానికి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన దండిగా వెంకటయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మృదు స్వభావి, వివాదరహితుడైన వెంకటయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, కర్నాటి విద్యాసాగర్, నాంపల్లి మాజీ జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, కోట రఘునందన్ మండలంలోని మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

కొండపాకగూడెంలో బోనాలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని కొండపాకగూడెం గ్రామంలో ఆదివారం యాదవులు పెద్దమ్మ బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్, కాంగ్రెస్ యువజన నాయకులు తిరుగుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలకేంద్రానికి చెందిన కోడూరు కోటేష్ టోల్‌ప్లాజా సమీపంలో ఆదివార ఏర్పాటు చే సుకున్న నెప్పల్ టీ హౌస్‌ను మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ యువత స్వ యంశక్తితో ఎదగాలని, ఒకరిపై ఆధారపడకుండా ఉండాలన్నారు. ఈ కా ర్యక్రమంలో వెన్న శ్రవణ్‌రెడ్డి, పుల్లెంల ఏడుకొండలు, నరేందర్‌రెడ్డి, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వంటమనిషి పోస్ట్‌కి దరఖాస్తు చేసుకోవాలని

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలంలోని ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఒక మహిళ సహాయ వంటమనిషి పోస్ట్‌కు మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మాత్యనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యాలయం ఆదేశాల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు కొండమల్లేపల్లి మండల నికి చెందిన స్థానికురాలై ఉండాలి నివాస ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. ఏడో తరగతి పాస్ అయి స్టడీ సర్టిఫికెట్స్, మెమో కలిగి ఉండాలన్నారు. హాస్టల్‌లో వంట మనిషిగా రెండు సంవత్సరాల అనుభవం కలిగి సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు స్థానిక ఎంఆర్సి కొండమల్లేపల్లి నందు, పీఎస్‌కొండమల్లపల్లిలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఇతర సమాచారం కోసం 8074490842కు సంప్రదించగలరని తెలిపారు.

సంజనాస్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని మూసీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సంజనాస్ న్యూట్రిషన్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్‌కు వీడ్కోలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ లక్ష్మణ్ నాయక్ పుర ప్రముఖులు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. కాలేజీని అభివృద్ధి పురసష్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో కళాశాల ప్లానింగ్ అభివృద్ధి కమిటీ కి కమిటీ చేర్మెన్ గా కళాశాల ప్రిన్సీపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ లక్ష్మణ్‌నాయక్, సెక్రటరీగా సీనియర్ అధ్యాపకులు సత్యనారాయణ, జైపాల్ సేవలు ప్రశంసనీయమన్నారు. జనగాం ఉపేందర్‌రెడ్డి విద్యాలయ అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ప్రిన్సిపల్, అధ్యాపకులను, ఆహ్వానితులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సీపాల్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ, అధ్యాపకులు డాక్టర్ జైపాల్, రేవతి, వెంకటేష్, హరిత, నందకుమార్, మల్లేశం, ముత్యాలు, విద్యాసాగర్, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగల దండోరాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 13వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీ నుండి వస్తున్నటువంటి సామాజిక ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేటటువంటి మాదిగల విజయ దండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి అందుగుల తిరుపతయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల హక్కుల సాధన కోసం ఎస్సీ వర్గీకరణ సాధించిన శుభ సందర్భంగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు మొదటిసారిగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగకు పలికే మాదిగల స్వాగతం విజయ దండోరా కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



తాళం వేసిన ఇంట్లో చోరి

రూ.50 వేల నగదు, 2 తులాల బంగారం, 8 తులాల వెండి అపహరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

తాళం వేసి ఊరెళ్ళి వచ్చేసరికి తాళం పగలగొట్టి దొంగతనం చేసిన ఘటన నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పాత నేరేడుచర్లకు చెందిన నూకల జానకమ్మ శనివారం ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్ళింది. తిరిగి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి వేసిన తాళం వేసినట్టే ఉంది. కానీ బేడెమ్ పగలగొట్టి ఉందని ఇంట్లో బీరువా సైతం పగలగొట్టి ఉందని బీరువాలో దాచిన రూ.50 వేల నగదుతో పటూ 2 తులాల బంగారం రింగులు, 8 తులాల వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని నూకల జానకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-మునగాల



రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్‌బుక్ ప్రమాణికంగా తీసుకొని రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి అన్నారు. ఆదివారం రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఆగష్టు 15 నాటికి 2లక్షల రుణాలు మాఫీ చేయాలని సూచించారు. సాంకేతిక కారణాలతో మొదటి విడత రెండవ విడుతలో రుణ మాఫీ కాలేదన్నారు. వారందరికీ కూడా రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ఎకరానికి 7500 రూపాయల రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిపి మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కిన్నెర వెంకన్న, రైతు సంఘం నాయకులు సుంకరి పిచ్చయ్య వెంకటాద్రి, మల్లారెడ్డి, జానకిరెడ్డి పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ



- బోనాల పండుగకు పోటెత్తిన జనం
- అమ్మవారికి నైవేద్యం పెట్టిన భక్తులు
- దర్శనం కోసం ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు
- దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సంప్రదాయానికి ప్రతీక అయిన ముత్యాలమ్మ బోనాలు పండుగను జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కృష్ణ టాకీస్, కోట మైసమ్మ దేవాలయాలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల్లో, మండల కేంద్రాల్లో బోనాల పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా పట్టణంలోని కృష్ణ టాకీస్ వద్ద గల ముత్యాలమ్మ బజార్‌లో గల ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు ఉదయం నుంచే అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తులు నియమ నిబంధనలను పాటిస్తూ దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు.పండుగ లో ప్రత్యేకంగా మహిళలు తలపై బోనాలను పెట్టుకొని డప్పు చప్పులతో, భజనలతో, ఆటగాళ్ల వారి ఇంటి వద్ద నుండి తోడ్కొని దేవాలయం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా అమ్మ వారి గుడి చుట్టూ మహిళలు ప్రదర్శనలు చేసి నైవేద్యం పెట్టి వారి మొక్కులు తీర్చుకున్నారు.

అమ్మవారికి బోనం..

బోనం అంటే భోజనం అని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున్న సంప్రదాయం. ముందుగా బోనాన్ని మహిళలు ఒక మట్టి కుండలో వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లంతో కూడిన బోనం కుండ కి సున్నం, పసుపు, కుంకుమ,వేపాకులు కూడా పెడతారు. అలాగే ఆ కుండ పై ఒక దీపాన్ని ఉంచుతారు. ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనానికి సున్నం, పసుపు, వేపాకు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావని భక్తుల నమ్మకం. ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవన్నీ యాంటీ సెప్టిక్,యాంటీ బై యోటిక్ కి సంబంధించి నవే కాబట్టి ఇందులో కి ఎటువంటి క్రిమికీటకాలు బోనం లోపలికి వెళ్లే అవకాశం లేదని అందువలన ఈ బోనానికి ఇంత పవిత్రత,శుభ్రత ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

బోనంపై దీపం ఎందుకు పెడతారంటే..

బోనం ఎత్తుకొని వెళ్లే దారిలో కనుక చీకటిగా ఉంటే అప్పుడు ఆ దీపమే దారి చూపిస్తుందని మహిళలు ఆచారంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా వానాకాలం ఆషాడమాసంలో మొదలై శ్రావణ మాసం భాద్రపద మాసంలో ముగుస్తుంది.ఈ కాలంలో కలరా, మలేరియా వంటి అంటు వ్యాధులు చాలా త్వరగా వ్యాపిస్తాయి. వానాకాలంలో వచ్చే అంటు వ్యాధులు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. వీటి బారిన పడకుండా ఉండేందుకు కొన్ని ప్రాంతాల్లో ఆషాడమాసంలో, ఇంకొన్ని చోట్ల శ్రావణ మాసాల్లో బోనాల పండుగ జరుపుతారు. ఈ క్రమంలో భక్తులు మొక్కులు తీర్చడానికి గొర్రె పొతులు, నాటు కోళ్లను అమ్మ వారికి బలి ఇస్తారు. ఇంకొందరు పిల్లలు పుట్టాలని దేవాలయంలో గల పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు దేవాలయానికి పోటెత్తారు.



మద్దిరాల..

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం: టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

పూర ముత్యాలమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ తల్లి దీవెనలు సూర్యాపేట పట్టణ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయనతో నాయకులు ముదిరెడ్డి రమణ రెడ్డి, డాక్టర్ రామూర్తి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా,వెలుగు వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, యాట వెంకన్న, దేవేందర్, ఫారూఖ్‌లు వున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వేణారెడ్డి

శ్రీ ఊర ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని సర్వోత్తమ్



సూర్యాపేట..

రెడ్డి, వేనారెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి దీవెనలు జిల్లా ప్రజలందరిపై వుండాలన్నారు. రాబోయే కాలంలో ప్రజలందరిని చల్లగా చూడాలని ముత్యాలమ్మ అమ్మవారిని ప్రార్ధించినట్లు చెప్పారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, కౌన్సిలర్ లు కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలేందర్, పోలగాని బాలుగౌడ్, గంటి సైదులు, అబ్దుల్ రహిమ్,కోలా నాగరాజు,కోడి శివ,యాట వెంకన్న, చంచల శ్రీనివాస్, రెబల్ శ్రీను వున్నారు.

పూజలు నిర్వహించిన చైర్ పర్సన్..

ఇదే సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశలు అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేశారు. ముత్యాలమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని వారు పేర్కొన్నారు.

భారీగా వెలిసిన షాపులు..

ముత్యాలమ్మ దేవాలయం చుట్టూ వివిధ రకాల షాపులు వెలిశాయి. చిన్నలు ,పెద్దలు పలు వస్తువులను కొనుగోలు చేశారు.ఈ ప్రాంతం అంతా కూడా భక్తులు, పిల్లల కేరింతలతో సందడిగా మారింది. ప్రధానంగా బోనాల పండుగ జాతరను మైమరిపించింది.త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దేవాలయం చుట్టూత కూడా కౌన్సిలర్ గా పోటీ చేయాలనుకున్న ఆశావహులు భారీగా ఫ్లెక్సీలు పెట్టారు. దేవాలయ ప్రాంగణంలో రహదారిపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో డిఎస్పి రవి నేతృత్వంలో సిఐ రాజశేఖర్ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ అనగానే తెలంగాణ ప్రాంత ప్రజల మనసులు పులకరిస్తాయి. గ్రామీణ వాతావరణంలో నివసించే కుటుంబాల్లో బంధాలను అనుబంధాలను పెంపొందించే వారధి బోనాలు. మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మకు ప్రజలు బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను డప్పు చప్పుళ్లతో వూరేగింపుగా వొచ్చి దేవతకు సమర్పించారు.

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల వండి పసుపు కుంకుమత



సూర్యాపేటలో..

పూలమాలలు వేపమండలతో అలంకరణ చేసి మహిళలు తమ తలపై ఎత్తుకొని పోతరాజుల వేషం భచనలతో ప్రదర్శనగా వెళ్లి తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: ముత్యాలమ్మ తల్లి పండుగ (బోనాలు) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని కేటీ అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి, పోతురాజు ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గోమాత దర్శనం అనంతరం అన్నదానం గ్రామ ప్రజలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్,



సూర్యాపేట రూరల్

పిల్లల రమేష్ నాయుడు, స్వామి నాయుడు, ఫారుక్, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని మాజీ ఎంపీటీసీ ఎలుగూరి వెంకటేశం, చితలూరి కృష్ణ, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మానక ఎల్లయ్య స్వామి అన్నారు. మండల పరిధిలోని 11వ వార్డ్ రాయనిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగూరి వీరయ్యగౌడ్, యలగబోయిన మధు, ఎడ్ల వెంకన్నయాదవ్, సైదయ్యగౌడ్, పల్లపు భాస్కర్, నల్లమేకల సైదులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో భద్రతను పరిశీలించిన జిల్లా సెక్యూరిటీ సిబ్బంది

నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో సెక్యూరిటీ సిబ్బంది భద్రత తనిఖీలు నిర్వహించారు. సెక్యూరిటీ సిబ్బంది పోలీస్ డాగ్ తో జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగానే హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, పరేడ్ గ్రౌండ్ కు వచ్చే రోడ్డు మార్గాలను, పాత భవనాలు, రద్దీ ప్రదేశాలు తనిఖీ చేశారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న ముఖ్య అతథులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారుల రక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు.

పాలకుల అసమర్థతతో జర్నలిస్టుల ఆత్మహత్యలు

- జర్నలిస్టు యోగి ఆత్మహత్యతోనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి
- జర్నలిస్టులను విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం
- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాల పాలకుల అసమర్థత వల్లనే జర్నలిస్టుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఇటువంటి పరిస్థితులను చూసైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని ఉద్యమాలలో పాల్గొని అవసరమైతే ప్రత్యేక ఉద్యమాలు చేసిన చరిత్ర జర్నలిస్టులదని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించే విధంగా జర్నలిస్టులు తమ కళాలకు మైకులకు కెమెరాలకు పని చెప్పారని ఈ సంగతిని పాలకులు మర్చిపోవద్దన్నారు. తాజాగా ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న వారిని కలవర పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ప్రజలకు ఉచితంగా సేవ చేస్తు ఇదే వృత్తిపై దశాబ్దాలుగా కొనసాగుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఆర్థికపరమైన భరోసాలు కల్పించాలని అందుకు ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి జర్నలిస్టులను వారి కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6న మంగళవారం గోదావరిఖని చెందిన జర్నలిస్టు నాయిని అదేవిధంగా శుక్రవారం వరంగల్ జిల్లాలో మరో జర్నలిస్టు యోగిరెడ్డిలు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ ఘటనలు దేశంలో ప్రతి జర్నలిస్టు భరోసా లేని జీవితం అన్నట్లుగా కొనసాగుతూ వృత్తి పట్ల నిబద్ధత చూపెట్టలేక పోతారని దీంతో ప్రభుత్వానికి ప్రజలకు సమయానికి చేరవేయవలసిన సమాచారం చేరకుండా పోతుందన్న సంగతి ప్రభుత్వాలు తెలుసుకోవాలన్నారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు వృత్తిపరమైన భరోసా కల్పించాలని నెలసరి వేతనం, ఉచిత విద్యుత్తు, ఉచిత గ్యాస్, ఇంటి స్థలం అందులో ప్రత్యేక గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలను జర్నలిస్టులకు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ప్రభుత్వాలను హెచ్చరించారు.



ప్రతి గ్రామాలలో గ్రంథాలయాలను నిర్మించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ విజ్ఞాన సెంటరు పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అంబేద్కర్ నాలెడ్జి సెంటర్స్ ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల్లో విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలు సమాజానికి అవసరం అని అన్నారు. యువత స్మార్ట్ ఫోన్లకు బానిసై విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను చదవటం మరిచారని, గ్రంథాలయ%శీ%లో పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ అధ్యక్షులు గంపల కృపాకర్ , రిటైర్డ్ లెక్చరర్ దండ వెంకటరెడ్డి, అద్దంకి జానమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న , అబ్బగాని బిక్షం, గంపల నారాయణ,పురం జాన్, గరిగంటి రజిత , ముత్తయ్య, అజయ్, పురం సైదులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గురుకుల పాఠశాల

- నీళ్లు లేక వ్యవసాయ బావుల నుండి నీళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు
- పురుగుల అన్నం నీళ్ల చారే పెడుతున్నారంటూ ఆరోపణలు
- మెనూపై ప్రశ్నిస్తే టీసీ ఇస్తామంటూ బెదిరింపులు





నవతెలంగాణ-తుంగతుర్తి

గురుకుల పాఠశాల అంటే అన్ని హంగులు సౌకర్యాలు ఉంటాయని అందరూ అనుకుంటారు. కానీ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ గురుకులంలో దాదాపు 470 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్య విషయంలో గాని ర్యాంకుల విషయంలో గాని పోటీ పరీక్షలలో మంచి పేరు ప్రతిష్టలు సాధించింది. ఏది ఏమైందో కానీ ఇటీవల గురుకుల పాఠశాల విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. గురుకులంలో నీళ్లరాక విద్యార్థులు రోడ్డుకు అవతల ఉన్న బోర్ల నుండి నీరు తెచ్చుకుంటున్నారు. కనీసం ప్రిన్సిపాల్ ట్యాంకర్ ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తమ పిల్లల ఉజ్వల భవిత కోసం గురుకుల పాఠశాలలో చేర్పిస్తే ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు సరైన వసతులు తిండి లేక తీవ్రంగా నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగుల అన్నం నీళ్ల చారు పెడుతున్నారని మెనూపై నిలదీస్తే నువ్వు చదువు బాగా చదవడం లేదని టీసీ ఇచ్చి పంపిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మటన్, గుడ్లు పండ్లు కూడా పెట్టడం లేదని విద్యార్థులు రాతపూర్వకంగా రాసిచ్చారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గురుకులాన్ని సందర్శించి విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవించుకుంటున్నారు.

ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌ను వివరణ అడగగా పాఠశాలకు వచ్చే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని దానితో గత రెండు రోజులుగా నీరు రావడంలేదని ట్యాంకర్ కోసం ఫోన్ చేస్తే ఆలస్యంగా వచ్చిందని మెనూ పాటిస్తున్నామని గోదాము నుండి వచ్చిన బియ్యం మాత్రమే వండి పెడుతున్నామని పురుగులు ఏం లేవని తెలిపారు.



వీర్య నాలికలు వాడకంపై అవగాహన కల్పించాలి

- రాష్ట్ర గొర్రెలు, మేకల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బరాయుడు

నవతెలంగాణ-కోదాడరూరల్

పశువుల్లో కృత్రిమగర్భధారణకు ఆడదూడలకు మాత్రమే జన్మనిచ్చే పశువుల వీర్య నాళికలు వాడకంపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర గొర్రెలు మేకలు సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా సుబ్బరాయుడు అసిస్టెంట్ డైరెక్టర్‌కి సూచించారు. ఆదివారం పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. పశువుల వీర్య నాలికలు వాడకం ద్వారా మగ దూడల సంతానం తగ్గి పశు పోషకుల కు మంద అభివృద్ధి చెంది ఆడదూడలు మాత్రమే పుడతాయని, మగదూడల పోషణ భారం తగ్గి లేగ దూడలతో, మరింత లాభసాటిగా పశుపోషణ ఉంటుందని సూచించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా సుబ్బరాయుడుకు అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య స్వాగతం పలికారు. అనంతరం ప్రాంతీయ పశువైద్యశాలలో మొక్క నాటారు. ఈ కార్యక్రమములో తమ్మారం పశువైద్యాధికారి డా రమేష్ నాయక్, సిబ్బంది రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామానికి ఉగ్గి శ్రీశైలం (58) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేలను బ్యాంక్ చైర్మెన్ మందడి లక్ష్మీ నర్సింహారెడ్డి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ భువనగిరి సావిత్రమ్మ, సంఘం సిబ్బంది, సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రం నాగరాజు, సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని నాగారంకు చెందిన మంగ వినయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతనితో చదువుకున్న మిత్రులు వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.మండలంలోని అరూర్‌కు చెందిన పురుమ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ సౌజన్యంతో వారి కుటుంబానికి రూ.10 వేలు, అదే గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకులు సీఎస్.రెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకిటి శరత్, పవన్‌రెడ్డి, బుర్ర నర్సింహా, సుక్క ముత్యాలు, కర్నాకర్, గొల్ల నవీన్, దుబ్బ శ్రీకాంత్, భాస్కర్, రాజు, సలీం, విక్రమ్,యాదయ్య, పజిల్, భిక్షపతి, కృషా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ విమర్శించారు.ఆదివారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీసాయి శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు రెండో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావెశల్లో రూ.49,000 కోట్ల బడ్జెట్ కేటాయించినది దేశంలో 30 కోట్ల మంది ఉన్న ముస్లిం మైనార్టిల అభివృద్ధి కోసం కేవలం రూ.3000 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.ముస్లిం మైనార్టీలు అంటే ప్రభుత్వానికి సంబంధం లేనట్టుగా కేంద్ర ప్రభుత్వం ఉన్నదన్నారు. జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ వెనకబడిన మైనార్టీల అభివృద్ధి కోసం 10 శాతం బడ్జెట్ కేటాయించాలని, రిజర్వేషన్లు కల్పించాలని చెప్పిన నిర్ణయాలను పక్కన పెట్టిందన్నారు. ముస్లిం మైనార్టీల పేదల కోసం కొంతమంది ముస్లిం పెద్దలు వందల ఎకరాల భూములను వక్ఫ్‌బోర్డుకు ఇచ్చారని, ఈ భూమిని ముస్లిం మైనార్టీలకు పంచకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ స్థానిక ఆర్డీవోలకు అధికారం ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, సయ్యద్ హాషం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ ఇక్బాల్, మీర్‌ఖజాఅలీ, నాయకులు లతీఫ్, ఉమర్, ఎస్‌కే ఇమామ్ పాషా, మీర్‌యూసుఫ్‌అలీ, ఎండి.ముక్తార్‌హుస్సేన్, ఎండి పాషా, జాకీర్ పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం కృషి చేయాలని, కమిటీ సభ్యులు మండల కేంద్రంలో ఆదివారం లక్ష్మీ గార్డెన్ వద్ద వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో-కన్వీనర్లు మొరిగాడి చంద్ర శేఖర్, కామిటికారి అశోక్, ఎండి సలీం, పేరపురాములు, సభ్యులు చింతకింది మురళి, జూకంటిపోల్, బొమ్మకంటి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆదివారం, 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ప్రస్తుతం చేస్తున్న వృత్తులు, కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకొని కుశలప్రశ్నలు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యార్థులు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, కృష్ణమూర్తి, అంబేద్కర్, రమేశ్, లక్ష్మణులతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయాలి

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తికి నిధులు కేటాయించాలి
- మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లోని కరువు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేసి మూడు లక్షల 61వేల ఎకరాలకు సాగునీరు అందించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఆదివారం చౌటుప్పల్‌లోని సీపీఐ మండల కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడారు.జీఓ 107 విడుదలచేసి 11.06.2015 తేదీన చర్లగూడెం వద్ద అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల పరిధిలోని సుమారు మూడు లక్షల 41వేల ఎకరాల ఆయాకట్టుకు సాగునీరు అందించే విధంగా సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి, చర్లగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని, కానీ ఈ పథకానికి నేటికీ గత ప్రభుత్వం డీపీఆర్ ఆమోదించలేదని తెలిపారు. పర్యావరణ అనుమతులు సైతం పొందలేదన్నారు. దీంతో ఈ ప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఏదుళ్ల రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజులపాటు 30 టీఎంసీల నీటిని తీసుకునే విధంగా డీపీఆర్ ఆమోదించాలని, పర్యావరణ అనుమతులు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం, ఎస్-ఎల్‌బీసీ సొరంగం పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. నల్లగొండ జిల్లాలో సుమారు మూడు లక్షల 41వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులను పూర్తిచేసేందుకు గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వల్ల నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. ఇంకా 9.5 కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉందని, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 800 కోట్లు సరిపోవన్నారు. పూర్తి నిధులు ఇచ్చి త్వరిగతిన పూర్తిచేసేందుకు పర్యవేక్షణ కమిటీ వేయాలని కోరారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఫ్లోరైడ్ పీడిత కరువు కాటకాలతో ఉన్న నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి డిండి ఎత్తిపోతల పథకం, శ్రీశైలం సొరంగ మార్గాన్ని తక్షణమే పూర్తిచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ.నర్సింహా, ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, బోయ మంకులు, టంగుటూరి రాములు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విది నిర్వహణలో ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని, ఆలేరు ఎస్ఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న జి వెంకటశ్రీను తెలిపారు. అఖిలపక్ష నాయకులు, రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు బదిలీపై వెళ్తున్న వెంకటశ్రీనును, ఆలేరు పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై అనిల్‌కుమార్‌కు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్లు చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, ఎండి సలీం, కామెడీ కారు అశోక్, గొట్టిపాముల రాజు ,జూకంటి పోల్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో ఆదివారం మంతపురి మాజీ సర్పంచ్ కర్రే ఎల్లయ్యచిన్న కుమారుడు కర్రే అజయ్ వివాహ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు టెస్కాబ్ మాజీ వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోట కొండూరు మండల మాజీ జెడ్పీటీసీ పల్లావెంకట్‌రెడ్డి, ఆలేరు మాజీ సర్పంచులు చింతకింది మురళి, దాసి సంతోష్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.



కొండపై పూర్వ వైభవం తీసుకొస్తాం

- కుటుంబసమేతంగా గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణలో ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబసమేతంగా పాల్గొన్నారు.గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.ముందుగా పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, జై బోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ, భజనలు చేస్తూ, యధా ఋషి వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు. ఈ కార్యక్రమం లో ఈఓ ఎ.భాస్కర్‌రావు పాల్గొన్నారు.

కొండపైన పుష్కరిణి అఖండదీపం ప్రారంభం

యాదగిరిగుట్ట కొండపైన విష్ణు పుష్కరిణి, అఖండ దీపాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ముందుగా స్వామివారి వద్ద సంకల్పపూజ చేసి స్వామి వారి పుష్కరిణిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు సంకల్ప స్నానం చేశారు.ఆ తర్వాత స్వామి వారి అఖండదీపాన్ని ప్రారంభించారు.అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మి నారసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయఅర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.యాదగిరిగుట్టకు పూర్వ వైభవం తీసుకోస్తానని ప్రకటించారు.



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్‌పరిధిలోని లక్కారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న శ్రీ మహంకాళమ్మ, శ్రీ ముత్యాలమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠాపనకు, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయమండపంలో శివలింగం, నాగదేవతల విగ్రహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానిస్తూ శనివారం హైద్రాబాద్‌లోని రాజగోపాల్‌రెడ్డి నివాసగృహంలో గ్రామస్తులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చైర్మన్ పాశం సంజయ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య, వెంకటేశం, కుడుముల బస్వారెడ్డి, కానుగు శేఖర్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులకు ఆదివారం సీపీఐ(ఎం), వ్యవసాయకార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావనిధిని వివిధ దుకాణ సముదాయాల ద్వారా సేకరించామని సీపీఐ(ఎం) బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి భారీగా వరదలు వచ్చి పర్యాటకకేంద్రంగా విరాజిల్లిన వయనాడ్ ప్రాంతంలోని ఇండ్లను పూర్తిగా ముంచెత్తి మొత్తం నేలమట్టమై ఆస్తినష్టంతో పాటు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఆదివారం 4,053 రూపాయలు సేకరించామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండారు శ్రీరాములు, మేగోటి భిక్షపతి, పబ్బతి యాదగిరి, ముదురుగాళ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లి సామూహిక బోనాలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో పోచమ్మ తల్లి సామూహిక బోనాలు పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు బోనాల కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోచమ్మ ఆశీస్సులు భువనగిరి పట్టణ, పరిసర ప్రాంత ప్రజల పై ఉండాలి అని అమ్మవారి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, పోలిశెట్టి అనిల్‌కుమార్, కదారి వినోద్, కుశంగుల రాజు,జహంగీర్.వస్తుపుల సాయికిరణ్,హరీష్, జైరామ్, ఎండి.హమీద్,పృథ్వీరాజ్,శ్రవణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పూర్ణగిరి ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలోగల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనారసింహస్వామి ఆలయంలో స్వాతినక్షత్రం సందర్భంగా గిరి ప్రదిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాగా పూర్ణగిరి ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబసమేతంగా హాజరై ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ముందుగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు వేద ఆశీర్వచనం చేసి, పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారసింహ ఉపవాసకులు బత్తిని రాములుగౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లాంల శాలిని జంగయ్యయాదవ్, ఆలయ మాజీ చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ నాయకులు హేమేందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, పట్టణ అధ్యక్షులు బందారపుభిక్షపతి, పెరుమల్లి శ్రీధర్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, ఆలయ పూజారి పవన్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కురుమల కులదేవుడైన బీరప్ప బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఒగ్గు కళాకారుల డోలు చప్పులతో, ఆటపాటలతో, పోతురాజుల విన్యాసాలతో, శివసత్తుల సిగాలతో బీరప్ప దేవునికి భక్తి శ్రద్ధలతో బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, మహిళలు, యువతి యువకులు, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.



వెలకట్టలేని బంధమే స్నేహబంధం

నవతెలంగాణ-అడ్డగూడూరు

స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలిచిన మిత్రబృందం1991-1992 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన అడ్డగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నప్పుడు ఆనాటి పూర్వ స్నేహితులు. ఇటీవల చౌళ్లరామారం గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలవాలని తోటి మిత్రులు తమకు తోసిన సహాయాన్ని ఆదివారం రూ,20,500 తమ స్నేహితుడు వెంకటరెడ్డి కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్‌లో కూడా ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏదో తమకు తోసిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.స్నేహితుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో దుస్స రామస్వామి, తీగల నర్సిరెడ్డి, ఎస్‌కె.జహంగీర్, నారబోయిన కిష్టయ్య, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు, కుమారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు తగు చికిత్సలు చర్యలపై అవగాహన కల్పించి వైద్య సేవలు అందించినట్టు పెరండేజ్ హాస్పిటల్‌సి.పాత్ ల్యాబ్స్‌తో పాటు వ్యూహ మోడ్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ వైద్య శిబిరం ఆగస్టు 11 నుండి 18 వరకు వారం రోజుల పాటు మండలకేంద్రంలోని రహదారి బంగ్లాలో కొనసాగుతుందని తెలిపారు.శిబిరాన్ని బీబీనగర్ పట్టణకేంద్రంలో ఉన్న బాంబినో పాస్తాఫుడ్ పరిశ్రమ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు పరిశ్రమ ప్రతినిధి రఫిక్ తెలిపారు.శిబిరానికి వచ్చే మహిళలు 20 ఏండ్ల నుండి 60 ఏండ్ల వయస్సు గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

15న మూల సంత

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామ భారతి 28 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన గ్రామ భారతి,సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15 హైదరాబాద్‌లోని తార్నాకలోని మర్రి కృష్ణాహాలులో మూల సంత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, చేతివృత్తులు, విలువజోడింపు చిరు ఉత్పత్తిదారులు నేరుగా వినియోగదారులకు అమ్ముకోవటానికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశామన్నారు.గత నెలలో కూడా మూలసంత ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రకృతి, పాడి, సాహిత్యం, ఆయుర్వేద, పంచగవ్య కుల వృత్తులు, చేతివృత్తులు ఇతరత్రా వారిని ప్రోత్సహిస్తూ జై జవాన్ జై కిసాన్ నినాదంతో మన 76 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుంటూ ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్టాల్స్ కావాల్సిన వారు టేబుల్, కుర్చీలు, శుభ్రత, కరెంట్ వంటి ఏర్పాట్లకోసం కేవలం 300 రూపాయలు హాల్ వారికి జమ చేయాల్సి ఉంటుందన్నారు.మరిన్ని వివరాలకు మరియు సంతలో స్టాల్ పెట్టదలచినవారు 09194908 50766 లేదా 6305-182620లకు ఫోన్ చేసి ముందస్తు దరఖాస్తు చేసుకుని గ్రామభారతి వారి సమ్మతం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

తోటి స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ఉన్నత పాఠశాల 1982-83 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థి ఇంజ మల్లేష్ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ మౌలాలి హౌసింగ్ బోర్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తోటి స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మిత్రులు గాండ్ల నర్సింగరావు, ఎం.సత్యనారాయణ దాస్, నీరటి బాలు, ఊట్కూరు రమేష్, మేడి కిష్టయ్య, బి సురేష్ రెడ్డి సోమసాని వెంకటేశం ,కే చంద్రయ్య, బచ్చలి యాకుబ్ రాజు, బోజు శ్రీనివాస్, అంకతి రాజు, గొట్టం ఉపేందర్రెడ్డి, పివి బాలు, పి బాలు, పి రామచంద్ర గుప్తా ,ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, హౌసింగ్ బోర్డ్ ఫోర్త్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొలిపాక అంజయ్య , అనిల్ గుప్తా పారిశ్రామికవేత్త తదితరులు పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాలను ఏడాదిలోపు పూర్తి చేస్తాం

- ఎత్తిపోతల పథకాల పూర్తికి నిధుల కొరత లేదు
- రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వాచ్యతండా ఎత్తిపోతలతో పాటు, 3 చెక్‌డ్యాములు మంజూరు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి రైతుల జీవితాలలో వెలుగు నింపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా అడవి దేవులపల్లి మండలం, చిట్యాల గ్రామం దున్నపోతులగండి ఎత్తిపోతలపథకం సైట్‌ను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం ఇంటేక్ వెల్‌ను, కృష్ణా నది నుండి దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం ఇంటెక్ వెల్‌కు వచ్చే హలియా వాగును మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముందుగా చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టనున్న దున్నపోతుల గండితో పాటు,ఇతర ఎత్తిపోతల పథకాలపై వివరించారు. అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం వద్ద చేపట్టిన దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం కింద 12239 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 219.19 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి పంపు హౌస్, అప్రోచ్ కాలువల మట్టి తవ్వకం పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ ఎత్తిపోతల ద్వారా ఉల్సాయపాలెం, మొల్కచర్ల, బాల్నేపల్లి, చాంప్ల తండా, కొత్త నందికొండ, అడవిదేవులపల్లి, చిట్యాల గ్రామాల లోని 12,239 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దామరచర్ల మండలం బోత్తలపాలెం ఎత్తిపోతల పథకం కింద 8610 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించడం జరిగిందని, ఇందుకు 259.25 కోట్ల రూపాయల పరిపాలన మంజూరు కావడం జరిగిందని, బోత్తలపాలెం, రాజాగట్టు, దామరచర్ల, నర్సాపూర్, తాళ్ల వీరప్పగూడెం, కొత్తపల్లి, వాడపల్లి గ్రామాలలోని 8610 ఎకరాలకు సాగునీరు అందుతున్నదని వివరించారు. వీర్లపాలెం-2 ఎత్తిపోతల పథకం కింద 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకుగాను, 32.22 కోట్ల రూపాయలు పరిపాలన అనుమతి మంజూరు చేయడం జరిగిందని, వీర్లపాలెం, ముదిమాణిక్యం, అడవిదేవులపల్లి లోని 2500 ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. తోపుచర్ల ఎత్తిపోతల పథకం కింద 9 కోట్ల 30 లక్షల రూపాయల ప్రతిపాదిత వ్యయంతో 316 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం పరిపాలన అనుమతి మంజూరు చేసిందని ,ఇందులో భాగంగా తోపుచెర్ల చిన్న చెరువు, పెద్ద చెరువు, బల్వానికుంట, పుచ్చకాయలగూడెం, గణపతి వారి గూడెం, బొమ్మకల్ గ్రామాలకు లోని 316 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలియజేశారు.కేశవపురం ఎత్తిపోతల పథకం ద్వారా 5875 ఎకరాలకు సాగునీరు అందించాలని, 75.9 3 కోట్ల రూపాయలు ప్రభుత్వం పరిపాలన అనుమతి మంజూరు చేసిందని ,ఇందులో భాగంగా కేశవపురం, కొండరపోలు దామరచర్ల లోని 5875 ఎకరాలకు సాగునీరు అందనున్నదని ఆయన వివరించారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేండ్ల నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల పూర్తికి గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని చెంతనే కృష్ణానది నీరు ఉన్నప్పటికీ, ఎలాంటి ఉపయోగం లేకుండా కిందికి తరలిపోయాయని, తనకు ఈరోజే తెలంగాణ వచ్చినంత ఆనందంగా ఉందని అన్నారు. దున్నపోతుల గండి, బొత్తలపాలెం, వీర్లపాలెం, తోపుచర్ల, కేశవాపురం ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందిస్తున్నామని, ఇందుకు సంతోషంగా ఉందని, సంవత్సరంలోపే ఈ ఎత్తిపోతల పథకాలన్ని పూర్తి చేయాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు .అలాగే నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటరీలకు సంబంధించి సైడ్ కెనాల్స్ పూడికతో పూడుకుపోయి ఉన్నాయని, కంపచెట్లు పెరిగిపోవడం, అక్కడక్కడ బిడ్జిలు కూలిపోయి ఉన్నాయని వాటిని తక్షణమే బాగు చేయాలని ఆయన కోరారు. అంతేకాక వాచ్యతాండ -2 ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని, 3 చెక్ డ్యాములను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు ద్వారా ఈ సంవత్సరం 2 పంటలకు పుష్కలంగా సాగునీటిని అందించనున్నామని, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని 5 లిఫ్టులకు కావలసిన నిధులతోపాటు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ప్రధాన కాలువలతో పాటు, మైనర్ కాలువలలో పూడికతీత, చెట్ల తొలగింపు వంటి వాటికి 24 గంటల్లో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం 5 లిఫ్ట్ ఇరిగేషన్లకు 490 కోట్ల రూపాయలు అవసరం కాగా ,వాటిని తక్షణమే నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. వచ్చే సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం నాటికి ఈ 5లిఫ్టలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను, ప్రాజెక్టు సీఈని ఆయన ఆదేశించారు. లిఫ్ట్ ఇరిగేషన్లకు ఎలాంటి నిధుల కొరతలేదని, వేగవంతంగా పనులు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి దున్నపోతుల గండి, బొత్తలపాలెం, వీర్లపాలెం, తోపుచర్ల, కేశవపురం లిఫ్టల ద్వారా లబ్ది పొందనున్న గ్రామాల గురించి వివరించారు. అంతేకాక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన వాచ్యతాండ రెండవ లిఫ్టును మంజూరు చేస్తామని, అలాగే మూడు చెక్ డ్యాములను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గం పరిధిలో చేపట్టిన 5 లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి భూసేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఇంజనీర్ ఇన్‌చీఫ్ అనిల్, ఎత్తిపోతల పథకాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, బండి నర్సింహారావు, అడవిదేవులపల్లి తహసీల్దార్ పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి తగ్గుముఖం పట్టిన వరద

- 8 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- పర్యాటకులతో రద్దీగా మారిన సాగర తీరం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువ నుండి వరద ప్రవాహం తగు ముఖం పట్టడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 8 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 63,288క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.రెండు రోజుల నుండి స్థిరంగా 26 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల ఆదివారం ఉదయానికి ఎగువనుండి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో క్రమంగా క్రస్ట్ గేట్లను తగ్గించుకుంటు ఆదివారం సాయంత్రానికి 8గేట్ల ద్వారా అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుండి 1,86,535 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి చేరుతుంది. దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 306.6922 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,841 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 741 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 8454 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 1,04,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



పర్యాటకులతో రద్దీగా మారిన సాగరతీరం

నాగార్జునసాగర్ డ్యామ్ అందాలను చూసేందుకు పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పర్యాటకులతో సాగరతీరం ఆదివారం రద్దీగా మారింది. ఈ సందర్భంగా తీరం వెంబడి సందడి వాతావరణం ఏర్పడింది.ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సాగర్ తీరానికి తరలి రావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకుల రాకపోకలు సాగాయి. కుటుంబాల సమేతంగా నాగార్జునసాగర్‌కు వచ్చి హిల్ కాలనీలోని లాంచీ స్టేషన్, బుద్ధవనం, పైలాన్ కాలనిలోని విద్యుత్ జలకేంద్ర, నూతన వంతెన, పాత వంతెన వద్ద పర్యాటకులు సందడి చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించ కుండా సాగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఉత్తమ సినీ నటుడి పురస్కారం అందుకున్న డాక్టర్ వంగపల్లి ఆంజయస్వామి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్ ఎల్ పి,ఎస్ జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాకార్ సేవారత్న పురస్కారాలను చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో పురస్కాలను అందజేయగా ఉత్తమ సినీ నటుడు పురస్కారం, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న చేతుల మీదుగా ఉత్తమ నూతన సినీ నటునిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అవార్డు అందుకున్నారు.శ్రీ జగన్మాత రేణుక చారిటబుల్ ట్రస్ట్ (ఎస్జె ర్ ఫౌండేషన్) వ్యవస్థాపక చైర్మెన్లు సామ శ్రీధర్‌గుప్తా, పంజాల వెంకట్ గౌడ్ ల ఆధ్వర్యంలో పురస్కాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పీ. సేవా వేదిక చైర్మెన్ ఎల్‌పీ.కుమార్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ నేత , ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి, గౌడసంఘం రాష్ట్ర యువ నాయకుడు వై శశాంక్ , ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు గోలి సంతోష్‌గుప్తా ,ఎన్సీసంతోష్ ,వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ ,నాచారం అన్నసత్రం చైర్మెన్ కొమురవెల్లి శంకరయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు మల్లేశంగౌడ్, ప్రముఖ పాత్రికేయులు చిట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.




13న బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం

- సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 13న ఉదయం 9.30 గంటలకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోని లక్కారంలోని ఎంఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. త్వరలో జరుగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామశాఖ అనుబంధ కమిటీల నాయకులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





నకిలీ కాగితాలు సృష్టించి భూమి డబుల్ రిజిస్ట్రేషన్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య, పి.ఉపేందర్‌రెడ్డి, ఎండి.ఖలీల్, కర్రె వీరయ్యలు అధికారులతో కుమ్మక్కై అనర్హులైన వారసులను, నకిలీ కాగితాలు సృష్టించి, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం సర్వేనెంబర్ 424లో 56 ఎకరాల భూమిని అక్రమంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నల్లబోలు ఇండస్ట్రీస్ యజమాని నల్లబోలు ధర్మారెడ్డి ఆరోపించారు.యాదగిరిగుట్ట ఆదివారం, కంపెనీ యజమాని నల్లబోలు ధర్మారెడ్డి మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ మీద నల్లబోలు ఇండస్ట్రీస్ వారు హైకోర్టును ఆశ్రయించారని, కోర్టు నుండి స్టే తెచ్చుకున్నామన్నారు. కానీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు మాత్రం అక్రమంగా భూమి మీదకి వచ్చి చదును చేస్తున్నారని ఆరోపించారు.వారిని ప్రశ్నించగా మాదే భూమి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు.మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ స్కాంలో పాల్గొన్న అధికారులకు కూడా కోర్టు ద్వారా శిక్షపడేలా చేస్తామని కంపెనీ యజమాని అయిన నల్లబోలు ధర్మారెడ్డి అన్నారు.అవసరమైతే సీబీఐ విచారణ చేయాలని కోరారు.

మూఢనమ్మకాలను విడనాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆధునిక ప్రపంచంలో మానవుడు శాస్త్ర సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ బాణామతి, చేతబడులు, మానవతీత శక్తులంటూ, మంత్రాలు,తంత్రాలు అంటూ వారి అపనమ్మకాలను, వేరే వారిపై రుద్దటడానికి ప్రయత్నం చేసే క్రమంలో అందరిని భయభ్రాంతులకు గురుచేస్తుండటం తీవ్రమైన చర్యలుగా పరిగణించాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు కోలా శ్రీనివాస్, పాదూరి రమణారెడ్డి, సైన్స్ ప్రచార సంస్థ బక్క శ్రీనివాస్ చారి అన్నారు. మిర్యాలగూడలోని ఒక రెసిడెన్షియల్ కాలనీలో గత అమావాస్యనాడుఒక వేపచెట్టు కింద కొన్ని కొబ్బరికాయలను గుర్తు తెలియని వ్యక్తి ఉంచాడని, అవి మంత్రించిన కొబ్బరికాయలని అక్కడి కాలనీవాసులు భయందోళనకు గురికావడంతో విషయం తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక నాయకులు అట్టి ప్రదేశానికి వెళ్లి ఆ కొబ్బరికాయలు పగలగొట్టి అక్కడే వాటిని తిని, ఇటువంటి చర్యల పట్ల ఆందోళన చెందొద్దని అక్కడి వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూనే, ఇటువంటి మంత్ర,తంత్రాల దుస్ఫలితాలు తెలియజేస్తూ, ఇట్టి బయాందోళనకు గురిచేసేవారిని శిక్షించాలని కోరారు.అనంతరం అక్కడి కొబ్బరికాయలను అక్కడే పగులగొట్టి అందరూ తినడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా మాజీ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయకుమారి, రేణుక,రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తిరుమలగిరిసాగర్ మండలంలో సుదీర్ఘకాలంగా పనిచేసి, ఇటీవల కాలంలో జరిగిన బదిలీలు మరియు పదోన్నతులలో ఇతర మండలాలకు వెళ్లిన టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తల (ముఖ్యంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు)తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడారు.బదిలీలు, పదోన్నతులకై టీఎస్‌యూటీఎఫ్ చేసిన పోరాటాలు, కృషిని తెలిపారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి యూటీఎఫ్ కార్యకర్త నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వబడులను బలోపేతం చేయాలన్నారు.బదిలీలు/పదోన్నతులపై ఇతర వెళ్ళిన క్రమంలో నూతన మండలాలలో కూడా సంఘం పట్ల ఇదే అంకితభావంతో పనిచేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారుఈ కార్యక్రమంలో బదిలీలు/పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు మండలశాఖ తరపు సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.రాజు, తిరుమలగిరిసాగర్ అధ్యక్షకార్యదర్శులు ఎరనాగుల సైదులు, జి.శ్రీదేవి, సీనియర్ కార్యకర్తలు కె శ్రీనివాస్‌రెడ్డి, సరోజినీదేవి, బీవీ.రావు, కె.సైదయ్య, రమణ, మోతీలాల్, కృష్ణ, ప్రశాంత్, ఎం.సైదయ్య, విజయలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల

- ప్రతిరోజూ విద్యార్థులకు వ్యాయామం
- క్రమశిక్షణతో కూడిన విద్య
- పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

నవతెలంగాణ-పెద్దవూర

క్రమశిక్షణ అంటేనే పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల. క్రమశిక్షణతో మెలిగే వారు కచ్చితంగా ఉన్నత స్థానంలో ఉంటారని చెప్తుంటారు. ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రామ్ నాయక్.తన పిల్లలే కాదు పాఠశాలలో చదివే పిల్లలంతా క్రమశిక్ష తోఉండడమే కాక విద్యార్థులకు సాయంత్రం ఆటలు, వ్యాయామం నిర్వహిస్తూ విద్యాబుద్ధులు నేర్పుతూ వారికి మంచిమార్కులు సాధించేలా అవగాహన కల్పించడం అయనకు వెన్నతో పెట్టిన విద్యట.విద్యార్థులందరూ డ్రస్ సెన్స్‌ని కూడా పాటించాలని సలహాలు చెప్తూ సూచనలు ఇస్తున్నారు. ఎవరైతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే ఆవిద్యార్థికి హితబోధ చేసి దారిన పెట్టడం ఆయన ధ్యేయమట. గతంలో దామరచర్ల మండలం మొల్కా చర్ల ఎంతోమంది ఇలాంటి విద్యార్థులను హితబోధ చేసి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని పేరు కూడా అతనికి కలిగి ఉంది. అలాగే విద్యార్థులకు సమయం ప్రకారం భోజనం చేయడం, చదువు కోవటం,పడుకోవడం, వంటివి కచ్చితంగా పాటించా ల్సిందే.అలా పాటిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాల్లోకి ఎదుగుతారని ఆయన నమ్మకం కూడా అందరికీ మార్గదర్శకంగా ఉండాలన్నదే ఆయన తపన.మొల్కా చర్ల పాఠశాలలో దాదాపు 208 మంది విద్యార్థులు చదువుకుంటున్న ప్పటికీ అందరినీ ఒకే దారిలో పెట్టి విద్యార్థులందరికీ ఎలాంటి వైషమ్యాలకు తావు లేకుండా క్రమశిక్షణతో ఉండేలా చేశారు. పోతునూరు పాఠశాలలో ప్లే గ్రౌండ్ శుభ్రం చేయించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇతను ఎంతోమంది విద్యార్థులకు తల్లిదండ్రులకు పెద్దలకు, అధికారులకు ఆదర్శంగా ఉండి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులను అందుకున్నారు. ఇలాంటి ప్రధానో పాధ్యాయులు పెద్దవూర పోతునూరు పాఠశాలకు బదిలీపై రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేం బాగా చదువకలుగుతున్నాం 7వ తరగతి విద్యార్థిని -చందన

సాయంత్రం వ్యాయామం చేయిస్తున్నారు.సాయత్రం ఒక గంట సేపు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు.సమయపాలన పాటిస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తుంటారు.మధ్యాహ్నం రుచి కరమైన భోజనం అందిస్తున్నారు.సారు కరెక్ట్ టైమ్‌కు వస్తారు.ఎలా చదివితే మంచి మార్కులు సాధించుకోవచ్చనే విషయాలు చెబుతుంటారు.దాంతో మేము మంచి ఏకాగ్రతతో చదువుతున్నాం.



సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో హరి శంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్, రవీంద్రభారతిలో జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 374వ జయంతి జాతీయ వారోత్సావాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్ హాజరై ప్రసంగించారు.సర్దార్ సర్వాయి పాపన్న సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.సమసమాజ స్థాపనకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళులర్పించినట్టవుతుందన్నారు.

13న మాదిగ విజయదండోరా

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాదిగ

నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించి మొదటిసారిగా ఢిల్లీ నుంచి హైదరాబాద్ గడ్డపై అడుగుపెడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఈనెల 13న మాదిగ విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.30 ఏండ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణను మంద కృష్ణ మాదిగ సాధించారన్నారు. విజయోత్సవంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్న వేళ గతంలో మునుపెన్నడూ జరగని విధంగా భవిష్యత్తులో మరో 10 ఏండ్ల పాటు కూడా ఎవరు చేయలేని విధంగా స్వాగతం పలకాలని మాదిగలను కోరారు. ఊరంతా కదిలి ఉప్పెనగ మారి రాజధానికి రావాలని పిలుపునిచ్చారు.మాదిగలను హైదరాబాదుకు తరలించే క్రమంలో ప్రతి మాదిగ సోదరులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.

నేడు నవతెలంగాణ బుక్ హౌస్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో నవతెలంగాణ బుక్ హౌస్‌ను ప్రారంభిస్తున్నట్లు నవతెలంగాణ బుక్ హౌస్ కోఆర్డినేటర్ రఘువరన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ పుస్తక ప్రదర్శనశాలలో తెలంగాణ రాష్ట్ర చరిత్ర, ఉద్యమాల చరిత్రలు, సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు, కథలు, మహానుభావుల జీవిత చరిత్రలు అనేక పుస్తకాలు ఉన్నాయి. కావున ఈ పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. పుస్తక ప్రదర్శనశాలలో సరసమైన ధరలకే పుస్తకాలు అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్ లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



యువత అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ గట్టుమైసమ్మ రియల్ఎస్టేట్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ రియల్ ఎస్టేట్ యువత పాల్గొన్నారు.

పడకేసిన ప్రత్యేక పాలన

- సమస్యల వలయంలో పల్లెలు
- వేధిస్తున్న నిధుల సమస్య
- మురికి కూపాలుగా తండాలు
- నిధులు రాక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులు

నవతెలంగాణ-పెద్దవూర

పల్లెల్లో నిధులు రాక ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. పాలక వర్గాల గడువు ముగియడంతో....జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారుల బాధ్యతలను అప్పగించారు.పంచాయతీల్లో, ప్రత్యేకఅధికారుల పాలనతో కొత్త చిక్కులు తప్పడం లేదు.అసలే ఉన్న సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాల్లో ఒక్కో మండల అధికారికి రెండు, మూడు పంచాయతీల నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో వారు చుట్టపు చూపుగానే పల్లెల్లో పర్యటనలు చేస్తున్నారు. దీంతో పల్లెల్లో సమస్యల చిట్టా అంతకంతకూ పేరుకుపోతుంది. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రత్యేక పాలనలో నిధులు రాకున్నా నెట్టుకొస్తున్నారు.

మండలం లో26 గ్రామ పంచాయతీలలో 56 అవాస గ్రామాలున్నాయి.ఈ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ ఏడాది జనవరి నెలాఖరున గ్రామాల్లో పాలక వర్గాల గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. పంచాయితీలకు జిల్లా, మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారుల బాధ్యతలను అప్పగించి పాలన సాగిస్తున్నారు. దీనికి తోడు జూలై 4వ తేదీన జిల్లా , మండల పరిషత్ పాలక వర్గాల పదవి కాలాలు సైతం ముగిశాయి. మండలాలకు కూడా జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు.ఇకపోతే కొందరు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మండలస్థాయి అధికారులకు సైతం రెండు,మూడు గ్రామాలకు ప్రత్యేక అధికార బాధ్యతలు అప్పగించడంతో అధిక భారంతో సతమతమవుతున్నారు. తమ శాఖలోనే తీరిక లేకుండా పనులు ఉండడంతో కొందరు అధికారులు రెండు, మూడు వారాలకు



ఒకసారి కూడా గ్రామాలను సందర్శించడంలేదని తెలుస్తోంది.

పర్యవేక్షణ..

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ చేస్తున్నా గ్రామాల్లో ఎక్కడిక్కడ సమస్యలు పేరుకుపోతున్నాయి.ఎక్కువ గ్రామాల్లో మురికికాలువలు,పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి.మిషన్ భగీరథ పైపులైన్లు చాలా చోట్ల లీకై సక్రమంగా సరఫరా జరగడం లేదు.గ్రామాల్లో స్ట్రీట్ లైట్లు పాడైపోయినా పట్టించుకోవడం లేదని,కనీసం వాటిని బాగు చేయించే నాథుడే లేకుండా పోయారని ఏనేమీది తండా వాసులు వాపోతున్నారు.కార్యదర్శి బాలరాజు మాత్రం నిధులు రావడం లేదు ఇప్పటికే అప్పులు చేశామని చెపుతున్నారు. కురుస్తున్న వర్షాలతో మురుగు కాల్వలు లేక వీదుల్లో బురద పేరుకుపోయి నీరంతా రోడ్లపైకి వస్తోందని కార్యదర్శి ఎప్పుడు వస్తుండో, ఎప్పుపు పోతున్నారో తెలవడం లేదని కొత్త జయరాంతండావాసులు చెబుతున్నారు.కుంకుడు చెట్టుతండా, పడమటి పూలగూడెంలో వీధులు బురదమయంగా మారాయని గూడెంకు చెందిన నార్ల శ్రీనివాస్ పేర్కొంటున్నారు.నాయినవానికుంటతండాలో 25 ఏండ్లు గా ఇంతవరకు ఒక్క చేతిపంపుకూడా లేదు.ఎన్నో ఏండ్లుగా పాతబావి నుంచే 25 మోటార్లు పెట్టుకొని నీటిని వాడుకుంటున్నారు.ఏండ్లు గడుస్తున్నా మురుగు కాలువలు లేక మురుగు ఇండ్ల ముందే నీళ్లుచేరి దుర్వాసన వస్తుందని తండావాసులు చెబుతున్నారు.నిధులు లేక కానీ కార్యదర్శులు నానాఇబ్బందులు పడుతున్నా ఫలితం దక్కడం లేదు.ఇకపోతే గ్రామాల్లో చెత్తసేకరణకు గతంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్లకు నెలవారీఈఎంఐలు భారంగా మారాయని గ్రామ కార్యదర్శులు వాపోతున్నారు.ట్రాక్టర్ల మరమ్మతులు వస్తే వారాల తరబడి సమయం పడుతుందని చలకుర్తి కార్యదర్శి రవీందర్‌రెడ్డి తెలిపారు.

నిధుల సమస్య..

కేంద్ర ప్రభుత్వ నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్నా అవి సరిపోక పంచాయతీలకు ఇక్కట్లు తప్పడం లేదు. పాలక వర్గం ఉన్న సమయంలో అప్పో సప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారని, కానీ ఇప్పుడు పంచాయితీల్లో నిధుల లేమితో అధికారులు పట్టించుకోవడంలేదు.అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్‌నేతలు పెత్తనం చెలాయిస్తున్నారనీ దీంతో ప్రత్యేకాధికారుల పాలనలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతల రాజకీయ జోక్యం మితిమీరిపోతున్నా, గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగిపోయిందని ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పకపోవడం వల్ల ప్రత్యేకాధికారులు మిన్నకుండి పోతున్నారన్న చర్చ మండలంలో జరుగుతుంది.ప్రత్యేకాధికారుల పాలనా ప్రారంభమై ఆరునెలలైంది.ఈ నేపథ్యంలో గ్రామాల్లో పడకేసిన ప్రత్యేక పాలనను గాడిన పెడుతుందా..? లేదా..? వేచి చూడాలి మరీ.



ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రతిఒక్కరూ ఆధ్యాతిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.ఆదివారం మండలపరిధిలోని రామలింగపల్లి గ్రామంలో పోచమ్మతల్లి విగ్రహం, నాభిశీల ప్రతిష్ఠమహోత్సవంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు దేవాలయంలో తీన్మార్ మల్లన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లోని దేవాలయ ఉత్సవాల్లో యువకులు, ప్రజలు పార్టీలకు అతీతంగా కలసికట్టుగా నిర్వహి ంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగిర్తి మల్లేశం, ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల కళ, మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, నాయకులు రాంరెడ్డి, రాజునాయక్, గోపాల్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీగా పురుడు పోసుకోనున్న సాయిగూడెం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో సాయిగూడెం కొత్త గ్రామపంచాయతీగా పురుడు పోసుకోనుంది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో చివరి దశలో కొత్త మండలాలు, పంచాయతీలు ఏర్పాటు ప్రక్రియలో భాగంగా సాయిగూడెం గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు గత ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని పలుమార్లు కోరారు.విషయం ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్పీకరం పోచారం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తూ సాయిగూడెం గ్రామపంచాయతీ ఏర్పాటుపై చర్చించారు.అసెంబ్లీలో శాసనసభ్యుల మద్దతుతో సాయిగూడెం గ్రామపంచాయతీ ఏర్పాటుపై ఏకగ్రీవ తీర్మానం చేశారు.అనంతరం శాసనసభ ఎన్నికలు రావడంతో, ఇటీవల ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సాయిగూడెం గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ అసెంబ్లీలో ప్రసంగించారు. ప్రస్తుతం ఆలేరు పురపాలకసంఘంలో రెండవవార్డ్‌గా సాయిగూడెం కొనసాగుతుంది. ఆలేరు పురపాలక సంఘం ఏర్పాటుకు ముందు 18 వ వార్డుగా రామసముద్రం ఓటర్లను కలుపుకొని, సాయిగూడెం కొనసాగింది.ప్రస్తుత ప్రభుత్వంలో సాయిగూడెం గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు రావడంతో ఆలేరు మండలంలో 15వ గ్రామపంచాయతీగా ఏర్పడనుంది.గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సాయిగూడెం ప్రజలు పలువురు ఆనందం వ్యక్తం చేశారు.



వరద కాలువలోని కంపచెట్లను తొలగించాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన

నవతెలంగాణ-మాడుగులపల్లి

వరద కాలువలోని కంపచెట్లను వెంటనే తొలగించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో వరద కాలువని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు.వరద కాలువలో ఉన్న కంపచెట్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కంపచెట్లను తొలగించి వరద కాలువ ద్వారా ఆయకట్టు రైతాంగానికి చివరివరకు నీరందించాలని కోరారు.వరద కాలువ మొదటి జోన్ అయినటువంటి 63 కిలోమీటర్ల వరకు టెండర్లు పిలిచినట్టుగా సమాచారం తెలుస్తున్నదని తెలిపారు.రెండవ జోన్ అయినటువంటి 63వ కిలోమీటర్ నుండి మిగతా వరకు కూడా విపరీతమైన కంపచెట్లతో కాలువ పూడిపోవడం వలన రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లెంల శ్రీకర్,దేవిరెడ్డి మల్లారెడ్డి,గడ్డం వెంకట్‌రెడ్డి,దేవిరెడ్డి,గోపాల్‌రెడ్డి,గడగోను వెంకటాచారి,కట్టా పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్ట్‌లు పూర్తి

- ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిపారుదల మంత్రిగా వాటిని పూర్తి చేస్తా
- గత ప్రభుత్వం ల్యాండ్ ఆక్టివేషన్‌లో రైతులకు సరైన పారితోషికం ఇవ్వక రోడ్డున పడవేశారు
- నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-డిండి



డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి పనులను ఎట్టిపరిస్థితుల్లోనూ త్వరగానే పూర్తి చేస్తామని తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం డిండి మండల కేంద్రంలోని ఆర్‌పిఆర్‌పి పాఠశాలలో నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల, పెండింగ్ ప్రాజెక్టులపై రివ్యూ సమావేశానికి ఆయన ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎల్‌బిసి టర్నల్ పనులను నూరుశాతం పూర్తిచేస్తామన్నారు. ఎస్ఎల్‌బిసి టర్నల్‌లో రెండు వైపుల సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం పూర్తి చేయడానికి 460 కోట్ల రివైజ్డ్ ఎస్టిమేషన్స్ వేసి మంజూరు చేయడానికి క్యాబినేట్ ముందుకు తీసుకువెళ్ళామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3.5 లక్షల ఎకరాలకు సాగునీటి అందించేందుకు ప్రణాళికల ద్వారా ముందుక వెళ ్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని 5 లిఫ్ట్ ఇరిగేషన్ అంభాభవాని, కంబాలపల్లి, పనుల పూర్తి చేసి సాగునీరు వెంటనే అందించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ మంత్రిని కోరగా వెంటనే వాటిని పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 5 ఐదేళ్ళ కాలంలో డిండి, ఎస్-ఎల్‌బిసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, సింగరాజుపల్లి రిజర్వాయర్‌కు 119 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో 93 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని, పనులు 80 పూర్తి అయినాయని, మిగిలి 20 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలని, గొట్టిముక్కల ప్రాజెక్టు దాదాపు పూర్తి కావచ్చిందని, మూడున్నర ఎకరాలకు సంబందించి భూసేకరణ సమస్య ఉందని, అలాగే రోడ్డు సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని, చింతపల్లి భూసేకరణ సమస్యవల్ల పనులు ముందుకు సాగటం లేదని బాలూనాయక్ తెలిపగా మంత్రి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఫ్లోరైడ్ కలిగిన ప్రాంతంలో మునుగోడు నియోజకవర్గం మొదటిస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖా కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్, నీటిపారుదల శాఖా అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతి చిత్తారి ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నేలపట్ల గ్రామములో దెబ్బటి చిత్తారి 20 వర్ధంతి కార్యక్రమం ఆదివారం స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. దెబ్బటి చిత్తారి నాయకుడు నేలపట్ల గ్రామంలో గీత సొసైటీ అధ్యక్షుడిగా ఉంటూనే గీత కార్మికులకు ఈత వనం తాటి వనం పెంచి గీత కార్మికుల కోసం 5 ఎకరాల భూమి కొనుగోలు నిమిత్తం చౌటుప్పల్ కు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో సరిగ్గా 20 సంవత్సరాల క్రితం నేలపట్ల గ్రామ శివారులోరోడ్డు ప్రమాదంలో మరణించినాడు ఆ నాయకునికి ఈరోజు 20 వర్ధంతి కార్యక్రమం జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తడక మోహన్ ముఖ్య అతిథులుగా మండల కార్యదర్శి గంగదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు రామేశ్వరి మరియు పిఎన్ఎం రాష్ట్ర నాయకులు అవ్వారు గోవర్ధన్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ నేలపట్ల మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు శాఖ కార్యదర్శి దెబ్బటి బక్కయ్య గ్రామ నాయకులు భూట్టికృష్ణ గుర్రం కృష్ణ బోదాస్ వెంకటేశం తడక చంద్రశేఖర్ పిల్లల మరి మదన్ బూడిది లింగస్వామి కుర్లపల్లి సైదులు కుటుంబ సభ్యులు దెబ్బటి భూషణ్, మహేశ్వరి జ్యోతి బక్కమ్మ యాదమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కోయ బాలరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్ ఇన్‌చార్జి ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ యాదాద్రి లక్ష్మీనారసింహస్వామి కొండపైన ఆదివారం రాజపేట మండల ఎమ్మెస్ఎఫ్ నాయకులు కోయ బాలరాజు జన్మదిన వేడుకలు, ఘనంగా నిర్వహించి, శాలువతో సన్మానించారు. శ్రీ యాదాద్రి లక్ష్మీనారసింహస్వామి వారి ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో, రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు.. ఇంజ నరేష్, ఆలేరు మండల యూత్ నాయకులు. గంధమాల నవీన్, తుర్కపల్లి తహసీల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, నర్సింహ, రాజాపేట మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఎం.ఎస్.కే జైస్వాల్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయవిహార్ సెమినార్‌హాలులో శనివారం,ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి వినియోగదారుల చైతన్య సదస్సు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర రేరా చైర్మెన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఐఏఎస్, బ్యూరో ఆఫ్ ఇండియన్ సాండర్ స్టేట్ డైరెక్టర్ పివి శ్రీకాంత్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార మార్గాలను తెలియజేశారు.ఈ సందర్భంగా వినియోగదారుల చట్టాల గురించి వివరంగా తెలియజేస్తూ వినియోగదారుల చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.వినియోగదారులు చైతన్యవంతంగా ఉండాలని స్వచ్ఛందంగా పనిచేస్తున్న వినియోగదారుల ఉద్యమకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల సొసైటీ నాగార్జునసాగర్ ఇన్‌చార్జి కె.నారాయణరెడ్డి, పెట్రోల్ బంక్‌లో జరిగే మోసాలు, తూనికలు కొలతలలో జరిగే మోసాలను గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నబోయిన మట్టయ్యకు,నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినియోగదారుల సంక్షేమ సంఘం కే.నారాయణరెడ్డికి, పెద్దవూర వినియోగదారుల సంక్షేమ సొసైటీ అధ్యక్షులు కట్ట మనోహర్,కన్స్యూమర్ యాక్టివిస్ట్ న్యాయవాది కట్టా కోటిరెడ్డి తదితరులకు నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి.వెంకటేశ్వర్లు, ఫుడ్ఇన్‌స్పెక్టర్ స్వాతి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రవీంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం,అభివృద్ధి కోసం పోరాడిన చిత్తారి చిరస్మరణీయుడు

- ఘనంగా చిత్తారి వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కల్లుగీత కార్మికుల ఉపాధి మెరుగుపడడానికి తాటి, ఈత వనాలనుపెంచడానికి 5 ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని గ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించి అమరులైన అమరుడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు దబ్బటి చిత్తారి గౌడ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున విప్లవ జేజేలు పలుకుతున్నామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య తెలిపారు.కేజీకేఎస్‌రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ జరుగుతున్న అమరుల యాదిలో సభ యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో సంఘం అధ్యక్షులు పబ్బతి



వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ అమరులు చూపిన మార్గంలో పనిచేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో గీత కార్మిక ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన సూదగాని ఎట్టయ్య, మోరిగాడి యాదగిరి బాటలో పనిచేసి అమరుడైన కల్లుగీత కార్మికుల ఉపాధి అవకాశాల కోసం ఐదెకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసుకుని గ్రామానికి తిరిగి వస్తున్న సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నేలపట్ల గ్రామానికి చెందిన అమరుడైన గీత కార్మికుడు దబ్బటి చిత్తారిగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య,సంఘం మండల ప్రధానకార్యదర్శి అంతటి అశోక్,సంఘం అధ్యక్షులు పబ్బతి వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్యగౌడ్, సంఘం ఉపాధ్యక్షులు పబ్బు నర్సింహ,సంఘం నాయకులు చౌట వేణుగోపాల్,దబ్బటి కిష్టయ్య, గంగాపురం నగేష్, దబ్బటి బక్కయ్య, దబ్బటి భూషణ్, చౌటశివకుమార్, గుండురాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.